GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం
మెయిన్

Spot Speed NEWS
T MEDIA
న్యూస్ ఏజెన్సీ & మీడియా కన్సల్టెన్సీ
APGVB రోడ్, మామిళ్ళగూడెం, ఖమ్మం. సెల్ : 8919710365
మా సేవలు : ఉపన్యాసాలకు పాయింట్లు, ప్రెస్ నోట్స్, ప్రత్యేక సంచికలు, యాడ్ డిజైన్స్, పేజ్ మేకింగ్
Please Subscribe : tmedia.net.in

సంపుటి : 6 | సంచిక : 255 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | సోమవారం 06-05-2024 | పేజీలు : 4

# త్రిముఖ పోరులో గెలిచేదెవరు....?

## సెగలు పుట్టిస్తున్న నిజామాబాద్ పాలిటిక్స్.

**టి మీడియా, మే 5,నిజామాబాద్ :**లో ఓ వైపు భానుడి ప్రతాపానికి ఉష్ణోగ్రతలు భారీగా నమోదు అవుతుంటే, మరోవైపు పార్లమెంట్ పరిధిలో రాజకీయం మరింతగా వేడెక్కుతోంది.. పార్టీల అభ్యర్థులు ఒకరిపై ఒకరు మాటాల తూటాలు పేలుస్తూ వేడి సెగలు పుట్టిస్తున్నారు. ప్రచారంలో స్పీడు పెంచిన నేతలు అదే స్థాయిలో విమర్శలు చేసుకుంటున్నారు. సిట్టింగ్ ఎంపీ ధర్మపురి అర్వింద్, కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డిల మధ్య మాటల యుద్ధం కొనసాగుతుండగా, బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్దన్ సైతం ఈ రెండు పార్టీలను టార్గెట్ చేస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఎవరికి జై కొడతారో తెలియదు కానీ, నేతలు మాత్రం నువ్వా %-% నేనా అన్నట్లు తమ మాటలతో తలపడుతూ కాకరేపుతున్నారు.లోక్‌సభ ఎన్నికలకు కౌంట్ డౌన్ నడుస్తున్న నేపథ్యంలో నిజామాబాద్ పార్లమెంట్‌లో త్రిముఖ పోరు నెలకొంది. ప్రధాన పార్టీ అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారంలో పాల్గొంటూ, ఒకరిపై ఒకరు విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు ఒకే రీతిలో ప్రచారాలు నిర్వహిస్తున్నారు. ఈ మూడు పార్టీల అభ్యర్థులు ఒకే మండలంలో ఒకే రోజు ప్రచారాలు చేపడుతున్నారు. కాంగ్రెస్ వెళ్ళిన చోటుకు వెంటనే బీజేపి అభ్యర్థి వెళ్ళటం, ఆవెంటనే అదే గ్రామానికి బీఆర్ఎస్ అభ్యర్థి వెళ్ళి మాటల తూటాలు పేలుస్తున్నారు. ఇటీవల ఈ ముగ్గురు అభ్యర్థులు కూడా నిజామాబాద్ రూరల్‌లోని ఇందల్వాయి , డిచ్‌పల్లి మండలాలలో ప్రచారాలు నిర్వహించారు. అటు జగిత్యాల కోరుట్ల మెట్‌పల్లిలో కూడా మూడు పార్టీల అభ్యర్థులు వరస పెట్టి పబ్లిక్ మీటింగ్‌లు నిర్వహించారు.ఆర్మూర్ నియోజకవర్గంలో మొదట బీజేపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ ప్రచారం చేపట్టగా వెంటనే కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు అక్కడికి చేరుకుని పోటా పోటీగా ప్రచారం చేపట్టారు. పలు కుల సంఘాలతో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించారు. దీంతో రాజకీయం మరింత వేడెక్కింది. భానుడి ప్రతాపానికి ఉమ్మడి నిజామాద్ జిల్లాలో 44 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నా నేతలు మాత్రం వెనక్కి తగ్గకుండా ప్రచారాలు చేస్తూ మరింత వేడి పుట్టిస్తున్నారు.



ఇక ఒకరిపై ఒకరు మాటల యుద్ధానికి దిగుతున్నారు. సిట్టింగ్ ఎంపీ ధర్మపురి అర్వింద్ తనదైన శైలిలో ప్రత్యర్థులపై విమర్శలు చేస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డిని టార్గెట్ చేస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కూడా విరుచుకుపడుతున్నారు. 75 ఏళ్ల రాజకీయ జీవితంలో కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి ప్రజలకు ఏం చేశారని ప్రశ్నిస్తున్నారు. ముఖ్యంగా ఆరు గ్యారెంటీలపై రోజు నిలదీస్తూ వస్తున్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే ఒక వర్గానికే మేలు జరుగుతుందని విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. అటు కాంగ్రెస్ అభ్యర్థి అదే స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు.ఉమ్మడి జిల్లాలోని సీనియర్ నాయకులు షబ్బీర్ అలీ, సుదర్శన్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్ లతో కలిసి ప్రచారం నిర్వహిస్తూనే బీజేపీపై తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి చెప్పినట్లు కేంద్రం తెలంగాణాకు ఇచ్చింది గాడిద గుడ్డు అనే అంశాన్ని ప్రధాన ఎన్నికల అస్త్రంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. బీజేపీకి ఓటు వేస్తే రిజర్వేషన్లతో పాటు రాజ్యాంగాన్ని రద్దు చేస్తారంటూ విమర్శిస్తున్నారు. మరోవైపు బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్దన్ కూడా ఈ రెండు పార్టీలపై విరుచుకుపడుతున్నారు. బాండ్ పేపర్ రాసి ఇచ్చి రైతులను మోసం చేసిన అర్వింద్ కు పసుపు బోర్డు ఎక్కడా అని సూటిగా ప్రశ్నిస్తున్నారు. ఆరు గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీలపై నిలదీస్తున్నారు. జిల్లాలో కరెంట్ కోతలు, సాగునీటి సమస్యలను ఎండగడుతూ ప్రజల్లోకి వెళ్తున్నారు. ఇలా ఒకరిపై ఒకరు మాటల యుద్ధం చేస్తూ ప్రచారం నిర్వహిస్తు భానుడి ప్రతాపానికి తోడు రాజకీయ వేడి పుట్టిస్తున్నారు.

### 14 నియోజకవర్గాలపై

# ఈసీ స్పెషల్ ఫోకస్..

## - అదనపు బలగాలతో పహార




**టి మీడియా, మే 5, ఢిల్లీ :** ఏపీలో మే 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అల్లరులు జరగకుండా నిర్వహించేలా ఎన్నికల కమిషన్ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుంది. ఇప్పటికే పోలింగ్ తేది దగ్గర పడుతూ ఉండటంతో అన్ని జిల్లాల్లో ఏర్పాట్లపై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా పర్యవేక్షిస్తున్నారు. పోలింగ్ కేంద్రాలు, కౌంటింగ్ సెంటర్?లను, స్ట్రాంగ్ రూములను స్వయంగా పరిశీలించి పలు ఆదేశాలు జారీ చేస్తున్నారు. గత ఎన్నికల్లో ఎదురైన అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈసారి ముందస్తుగా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ తీరును పరిశీలించేలా ఏర్పాటు చేయడంతో పాటు అదనపు భద్రతా బలగాలను మోహరిస్తున్నారు. మావోయిస్టుల ప్రభావం ఎక్కువగా ఉన్న నియోజకవర్గాలపై మరింత నిఘా ఉంచారు. ఇక ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన మొదటి నాలుగైదు రోజుల్లోనే రాష్ట్రంలో పలు జిల్లాలలో హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. వీటిని సీరియస్?గా తీసుకున్న ఎన్నికల కమిషన్.. కొంతమంది ఎస్పీలను కూడా బదిలీ చేసింది. ఎక్కడా ఇబ్బంది లేకుండా అందరిని సమాన దృష్టితో చూడాలని అధికారులకు ఈసీ ఆదేశాలు ఇచ్చింది. గతంలో ఎప్పుడూ లేనివిధంగా ఆంధ్రప్రదేశ్?కు ప్రత్యేక పోలీస్ పరిశీలకులను కూడా ఎక్కువ స్థాయిలో నియమించింది. రాష్ట్ర స్థాయిలో ఎన్నికల పరిశీలకులతో పాటు జిల్లా స్థాయిలోనూ అలాగే కొన్ని నియోజకవర్గాల స్థాయిల్లో కూడా ప్రత్యేక పరిశీలకులను నియమించింది. ప్రశాంత వాతావరణంలో నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా చర్యలు చేపట్టింది. అయితే రాష్ట్రవ్యాప్తంగా పర్యటించిన ఎన్నికల పరిశీలకులు గొడవలు జరిగేందుకు ఆస్కారం ఉన్న పలు స్థానాలపై మరింత దృష్టి పెట్టాలని సూచించారు. దీంతో రాష్ట్రంలోని 14 నియోజకవర్గాలపై ఎన్నికల కమిషన్ స్పెషల్ ఫోకస్ పెట్టింది. రాష్ట్రవ్యాప్తంగా కొన్ని నియోజకవర్గాల్లోని పలు పోలింగ్ సెంటర్లలో 100 శాతం వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేస్తుండగా ఈ 14 నియోజకవర్గాల్లో పూర్తిస్థాయిలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.వంద శాతం వెబ్ కాస్టింగ్, అదనపు కేంద్ర బలగాలతో

**పహారా..**

రాష్ట్రంలో సమస్యత్మక పోలింగ్ కేంద్రాలను ఇప్పటికే ఎన్నికల సంఘం గుర్తించింది. దీనికి తోడు కేంద్రం నియమించిన ఎన్నికల పరిశీలకులు రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించిన సమయంలో మరికొన్ని సమస్యత్మగా పోలింగ్ కేంద్రాలను గుర్తించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద పూర్తిస్థాయిలో వెబ్ కాస్టింగ్ ద్వారా మొత్తం ఓటింగ్ ప్రక్రియను పరిశీలించనున్నారు. మొత్తం 46,389 పోలింగ్ కేంద్రాలు ఉండగా వాటిలో 12,438 పోలింగ్ కేంద్రాలను అత్యంత సమస్యత్మకమైనవిగా గుర్తించారు. మొత్తం 29,897 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ద్వారా మొత్తం ప్రక్రియను పరిశీలించనున్నారు. అయితే కేంద్ర ఎన్నికల పరిశీలకులు ఇచ్చిన నివేదికల ప్రకారం మొత్తం 14 నియోజకవర్గాల్లో అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్?ను ఏర్పాటు చేయనున్నారు. ఆయా నియోజకవర్గాల్లోని అన్ని కేంద్రాల వద్ద అదనపు కేంద్ర బలగాలను మోహరించనున్నారు. రాష్ట్రంలో మాచర్ల, గురజాల, వినుకొండ, పెదకూరపాడు, ఒంగోలు, ఆళ్లగడ్డ, తిరుపతి, చంద్రగిరి, విజయవాడ సెంట్రల్, పుంగనూరు, పలమనేరు, పీలేరు, రాయచోటి, తంబళ్ళపల్లిలో వంద శాతం వెబ్ కాస్టింగ్ చేస్తున్నట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. ఈ నియోజకవర్గాల్లో పోలింగ్ రోజు ఎలాంటి హింసాత్మక ఘటనలు చోటు చేసుకోకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు

# దేశ వ్యాప్తంగా ఆరు గ్యారెంటీలు అమలు చేస్తాం'

### కాంగ్రెస్ ముఖ్యనేత రాహుల్ గాంధీ..

**టీ మీడియా, మే 5,నిర్మల్ :**

నిర్మల్‌లో జరిగిన కాంగ్రెస్ జన జాతర బహిరంగ సభలో కేంద్రం, బీజేపీపై మండిపడ్డారు కాంగ్రెస్ ముఖ్యనేత రాహుల్ గాంధీ. దేశంలోని ప్రజలు, బడుగు బలహీనవర్గాలకు రాజ్యాంగం ఎన్నో హక్కులు కల్పించిందని తెలిపారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణలో పర్యటిస్తున్నారు రాహుల్. ఈసందర్భంగా బీజేపీపై ధ్వజమెత్తారు. రాజ్యాంగాన్ని రద్దు చేస్తామని బీజేపీ అంటోందని రాహుల్ విమర్శించారు. తాము అధికారంలోకి వస్తే కులగణన చేపడతామన్నారు రాహుల్ గాంధీ. ఇది దేశ ముఖచిత్రాన్ని మారుస్తుందన్నారు. ఎవరి ఆర్థిక పరిస్థితి ఏంటనే అంశంపై సమగ్రమైన సర్వే చేస్తామని చెప్పారు. అప్పుడు వారికి ఏం చేయాలనే దానిపై స్పష్టత వస్తుందన్నారు.తాము అధికారంలోకి వస్తే రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం పరిమితిని తొలగిస్తామని రాహుల్ గాంధీ అన్నారు. రిజర్వేషన్లు తొలగించేందుకు బీజేపీ కుట్ర చేస్తోందని ఆరోపించారు. ప్రైవేటీకరణ కూడా ఇందులో భాగమే



అన్నారు రాహుల్ గాంధీ. రాజ్యాంగాన్ని రద్దు చేసే కుట్ర జరుగుతోందని రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగాన్ని రక్షించడానికి తాము కృషి చేస్తున్నమన్నారు. ధనికుల కోసమే మోదీ పనిచేస్తున్నారని ఆరోపించారు రాహుల్ గాంధీ. ధనవంతులకు రూ.16 లక్షల కోట్లు మాఫీ చేశారని చెప్పారు. తెలంగాణలో ఇచ్చిన గ్యారంటీలను అమలు చేస్తున్నామని.. కేంద్రంలో అధికారంలోకి వచ్చాక.. దేశవ్యాప్తంగా గ్యారంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను పెంచుతామన్నారు. అన్ని రంగాలను మోదీ ప్రైవేటీకరణ చేస్తున్నారన్నారు.

# గెలిచినా.. ఓడినా ప్రజల కోసమే పనిచేయాలె

### బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

**టీ మీడియా, మే 5,వీణ వంక :**

ఎన్నికల్లో గెలిచినా, ఓడినా నాయకుడు ప్రజల కోసమే పని చేయాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. కరీంనగర్ జిల్లా వీణవంకలో జరిగిన బహిరంగసభలో ఆయన ప్రసంగించారు. బీఆర్ఎస్ పాలనలో వ్యవసాయ స్థిరీకరణ చేశామని, రైతులు జీవితాలను బాగుచేశామని చెప్పారు. రాష్ట్రంలో పంటలు బ్రహ్మాండంగా పండాయని అన్నారు. పంట దిగుబడిలో హర్యానా రాష్ట్రాన్నే తలదన్నే స్థాయికి చేరామని అన్నారు.

'వ్యవసాయాన్ని స్థిరీకరించాలని, రైతు బాగుండాలని ఓ ఐదు కార్యక్రమాలు తీసుకున్నం. అందులో మొదటిది రైతుబంధు పథకం. ప్రపంచంలో తొలిసారి రైతుబంధు అనే పథకాన్ని సృష్టించింది మనమే. రెండోది కరెంటు. నిమిషం కూడా పోకుండా కరెంటు ఇచ్చినం. మూడోది చెరువులు బాగు చేసి సాగు నీళ్లు ఇచ్చినం. నాలుగోది రైతు చనిపోతే ఆయన కుటుంబానికి రూ.5 లక్షల బీమా ఇచ్చే ఏర్పాటు చేసినం. ఇక ఐదోది రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసినం.



7,500 కొనుగోలు కేంద్రాలు పెట్టి ఎక్కడి పంటలు అక్కడే కొనుగోలు చేసినం. దాంతో 54 లక్షల టన్నుల పంట పండించే తెలంగాణ రాష్ట్రం మూడున్నర కోట్ల టన్నుల ధాన్యం పండించే స్థాయికి ఎదిగింది. హర్యానా రాష్ట్రాన్నే తలదన్నే స్థాయికి పోయినం. అట్ల బ్రహ్మాండంగా పంటలు పండినయ్. దాంతో రైతుల్లో ఒక ధీమా వచ్చింది' అని కేసీఆర్ తెలిపారు.

'సంక్షేమం రంగంలో కూడా అందరినీ ఆదుకున్నం. అదేవిధంగా దళితబంధు పథకం పెట్టినం. హుజూరాబాద్‌లోనే పైలట్ ప్రాజెక్టుగా పెట్టి బ్రహ్మాండంగా రైతుబంధు పథకాన్ని అమలు చేసినం. అది మీ నియోజకవర్గం అదృష్టం. ఇయ్యాల దళితబిడ్డలు బ్రహ్మాండంగా తలెత్తుకుని బతుకుతున్నరు. పోయిన ఎన్నికల్లో మనం ఓడిపోయినం. అవుతలోని మాటలు నమ్మి మనం ఓట్లేసి గెలిపించినం. ఇవుతలోని కంటే అవుతలోడు ఓ రూపాయి ఎక్కువ ఇస్తనంటే ఆశ పడుడు మనకు అలవాటు' అని కేసీఆర్ వ్యాఖ్యానించారు.

'గెల్లు శ్రీనివాస్ నాతోపాటు ఉద్యమంలో కొట్లాడిండు. అప్పట్లో కౌశిక్‌రెడ్డికి నచ్చజెప్పి ఉపఎన్నికల్లో గెల్లు శ్రీనివాస్‌ను పోటీకి నిలబెట్టిన. దురదృష్టవశాత్తు గత ఎన్నికల్లో గెల్లు శ్రీనివాస్ ఓడిపోయారు. తర్వాత కౌశిక్‌రెడ్డికి ఇచ్చిన మాట ప్రకారం ఎమ్మెల్సీ ఇచ్చిన. అసెంబ్లీ ఎన్నికల్లో కౌశిక్‌రెడ్డిని నిలబెడితే గెలిపించి నాకు తిరిగిచ్చిండ్రు. అయితే రాష్ట్రంలో అధికారం కోల్పోయినం. గెలుపు, ఓటములు సహజం. ఓడినా గెలిచినా ప్రజల కోసం పనిచేయాలి. దటీజ్ పాలిటిక్స్. గెలిచినా ఓడినా నాయకుడు ప్రజల కోసమే పనిచేయలె' అని కేసీఆర్ అన్నారు.



# కాంగ్రెస్, బిజెపి, ప్రచారాల హోరు ప్రజలు బేజారు

- కెసిఆర్ బస్సు యాత్రతో బిఆర్ఎస్ లో జోరు

**టీ మీడియా, మే 5, వనపర్తి బ్యూరో :**
ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రచారంతో ఇరు పార్టీల అభ్యర్థుల్లో గెలుపు పైనాగర్ కర్నూల్ పార్లమెంటు ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీలు ప్రచార హోరుతో ముందుకు సాగుతున్నాయి. గత పది రోజులుగా అభ్యర్థులు తమ గెలుపే లక్ష్యంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహిస్తూ తమకే ఓట్లు వేయాలని అభ్యర్థిస్తున్నారు. దీంతో మరో కొద్ది రోజులు మాత్రమే గడువు ఉండడంతో నాయకులు తమ మాటల తోటలకు మరింత పదును పెట్టారు. ఒకరిపై ఒకరు విమర్శనాస్త్రాలు సంధిస్తూ ఓటర్లను తమ వైపుకు మలుపుకునేందుకు తీవ్ర కష్టపడుతున్నారు. పార్లమెంట్ అభ్యర్థుల గెలుపుకై ఆ స్థానిక మాజీ, ప్రస్తుత ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు పార్టీ క్యాడర్లు గెలుపు కోసం ప్రచారం ఎండను సైతం లెక్కచేయక ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఆయా పార్టీల ప్రచార రథాలు , బైకులు గ్రామాలు పట్నాలలో తమ అభ్యర్థుల యొక్క విన్నపాలతో హోరు ఎత్తుతున్నాయి. సామాజిక వర్గాల వారీగా ఆయా పార్టీలు సమావేశాలు పెట్టి ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంటు స్థానంలో ఒక లోకల్ అంటూ మరొకరు నాన్ లోకల్ అంటు ఒకరి పై ఒక్కరు ఎత్తులకు పైఎత్తులు వేస్తూ ముందుకు సాగుతున్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంటు పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్లలో టిఆర్ఎస్ అభ్యర్థి ప్రవీణ్ కుమార్ సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు మార్నింగ్ వాక్, రోడ్ షోలు చేస్తూ ప్రజలను ఓట్ల అభ్యర్థిస్తున్నారు. మరోవైపు నాగర్ కర్నూల్ పార్లమెంట్ సెగ్మెంట్లోని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సహకారంతో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రచారంలో దూసుకెళ్తున్నారు.

కెసిఆర్ యాత్రతో పుంజుకున్న బీఆర్ఎస్ ఉమ్మడి జిల్లాలోని రెండు పార్లమెంట్ సెగ్మెంట్ లలో బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కెసిఆర్ రాజకీయ చతురతతో రాష్ట్రంలో బస్సు యాత్రను ప్రారంభించి బీఆర్ఎస్ పట్ల ప్రజలకు ఉన్న నమ్మకాన్ని మరింత రెట్టింపు ఉత్సాహాన్ని కలిగిస్తూ చేపట్టిన యాత్రతో ఉమ్మడి పాలమూరు జిల్లాలోని రెండు పార్లమెంట్ సెగ్మెంట్లలో అన్యూహంగా బీఆర్ఎస్ కు విజయం పట్ల పూర్తి విశ్వాసాన్ని కలిగించింది. గత అసెంబ్లీలో టిఆర్ఎస్కు ఉమ్మడి పాలమూరు జిల్లాలో నిరాశ ఫలితాలను అందించిన, దానికి ఐదు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకుంది. అందుకు ప్రజలు ఈసారి కాంగ్రెస్కు గట్టి బుద్ధి చెప్పాలన్న ఆలోచనతో మళ్ళీ ఈ రెండు పార్లమెంటులో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కృత నిశ్చయంతో ఉన్నారు. దీనితో నాగర్కర్నూల్ పార్లమెంట్ సెగ్మెంట్లలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు అన్యుహంగా ప్రజల నుంచి స్వచ్ఛందంగా మద్దతు లభిస్తుండడంతో టిఆర్ఎస్ రైలు రెట్టింపు ఉత్సాహంతో ప్రచారాన్ని పరిగెత్తిస్తున్నారు. దీనికి తోడు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ అభ్యర్థి విజయమే లక్ష్యంగా పూర్తిస్థాయిలో కృషి చేస్తున్నారు. అలాగే కాంగ్రెస్ నుంచి నాన్ లోకల్ , బిజెపి నుంచి స్థానికుడైన సమర్థవంత నాయకుడు కాదన్న ఆలోచనతో ప్రజలు విద్యావంతుడు మాజీ ఐపీఎస్ అధికారి అయినటువంటి మేధావికి అవకాశం కల్పిస్తే నాగర్కర్నూల్ పార్లమెంట్ అభివృద్ధికి మరింత అవకాశం కల్పించినట్లు ఉంటుందని ప్రజలు బహుబాటంగానే తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. పార్లమెంటు పరిధిలోని యువకులు స్వచ్ఛంద సంస్థలు సంఘాలు ఉద్యోగ సంఘాలు ప్రజలు స్వయంగా ఆర్ఎస్ ప్రవీణ్ ను కలిసి తమ మద్దతును ప్రకటిస్తున్నాయి.



నాన్ లోకల్ కాంగ్రెస్ , లోకల్ ముద్దపప్పు బీజేపీ లతో ఒరిగేది ఏమీ లేదు అని ప్రజలు చర్చించుకుంటున్నారు.

రాష్ట్రంలో గత ఐదు నెలల క్రితం జరిగిన అసెంబ్లీలో గత ప్రభుత్వం పై ఉన్న వ్యతిరేకతతో అన్యూహంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అదే ఊపుతో పార్లమెంట్లో కూడా అన్ని స్థానాలను గెలుచుకుంటాము అన్న ధీమతో ప్రజలు తమ పార్టీ నుంచి ఎవరిని నిలబెట్టిన గెలుస్తారు లే అన్న ధీమాతో ముందుకు వెళుతూ నాగర్ కర్నూల్ పార్లమెంటు అభ్యర్థిగా మొదటి నుంచి అల్లంపూర్ అసెంబ్లీకి చెందిన సంపత్ కుమార్ ఎంపీ టికెట్ కోసం ప్రయత్నం ఇచ్చిన చివరికి నాన్ లోకల్ అభ్యర్థి అయిన మల్లు రవికి అధిష్టానం మొగ్గుచూపింది. ఈ పార్లమెంటు పరిధిలోని ప్రజలు అమాయకులన్న ఆలోచనతో ఎవరిని నిలబెట్టిన గెలిచిన రోజులు కాంగ్రెస్ ఉన్నాయి కాబట్టి మరోసారి నాన్ లోకల్ అభ్యర్థి నిలబెట్టిన గెలుస్తామన్న ధీమాతో ప్రజలను మరోసారి మోసం చేసేందుకు కాంగ్రెస్ తీవ్ర ప్రయత్నం చేస్తుంది. ప్రజలేమో గత రెండుసార్లు గెలిచి అతను చేసింది ఏమీ లేదని స్థానిక కాంగ్రెస్ నాయకులు పార్టీ క్యాడర్ ప్రజలు అంతర్గతంగా చర్చించుకుంటున్నారు. మరోవైపు స్థానిక ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులకు ఇష్టం లేకున్నా అధిష్టాన నిర్ణయానికి కట్టుబడాల్సింది కాబట్టి మొక్కుబడిగా ప్రచారంలో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు. మరోవైపు బిజెపి నుంచి గత పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థి బంగారు శృతిని కాదని కొత్తగా పార్టీలో వచ్చిన ప్రస్తుత ఎంపీ రాములు కుమారుడు పోతుగంటి ప్రసాద్ కు టికెట్ కేటాయించడంతో కొంత బిజెపి వర్గాలు దూరమైనట్లు బిజెపి నాయకులు అంతర్గతంగా చర్చించుకుంటున్నారు కొత్తగా వచ్చిన నాయకుడికసలు రాజకీయ అనుభవం శూన్యం మాట్లాడే తత్వం తెలియక కలుపు లేక తన సామాజిక వర్గ నాయకులతో కొడుకు విజయం కోసం ప్రస్తుత ఎంపీ రాములు నానా తంటాలు పడుతూ ప్రచారం కొనసాగిస్తున్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంటు పరిధిలో బిజెపికి పెద్దగా ఓటు బ్యాంకు లేని ఒకటైతే మరో వైపు బిజెపికి నాగర్ కర్నూల్ పార్లమెంట్లో స్థానిక కేడర్ లేకపోవడం , ప్రచారంలో కూడా అంతగా చురుకుగా లేకపోవడంతో బిజెపి ఈ ప్రాంతంలో చాలా వెనుకబాటు కనబడుతుంది.

## ఆర్.ఎస్.పి కి సై అంటున్న ప్రజలు...

నాగర్ కర్నూల్ పార్లమెంటు పరిధిలో టిఆర్ఎస్ పార్టీ తరఫున ఆర్ఎస్పి ప్రవీణ్ కుమార్ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తూ మద్దతు పలుకుతున్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తన రాజకీయ చతురతతో పల్లె పల్లెన గ్రామ గ్రామాన పట్టణాల లో ప్రచారం నిర్వహిస్తూ తనకు అవకాశం కల్పిస్తే పార్లమెంటు నియోజకవర్గం లోని ప్రతి బడుగు బలహీన వర్గాల జాతుల అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని, గతంలో గురుకులాల పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం అనేక సంస్కరణలు చేపట్టి వారి ఉన్నత భవిష్యత్తుకై మార్గాలను కల్పించిన విషయాలు ఇప్పటికే ప్రజలకు బాగా తెలుసునని వివరిస్తున్నారు. పార్లమెంట్ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పిస్తే ఈ ప్రాంతాలను మరింత అభివృద్ధి చేసేందుకు తాను అహర్నిశలు కృషి చేస్తానని ప్రజలకు వివరిస్తున్నారు.

## పబ్బులో అర్ధరాత్రి అసభ్య కార్యకలాపాలు

- అడ్డంగా బుక్కైన 100 మంది

**టీ మీడియా, మే 5, హైదరాబాద్**




నగరంలో పబ్స్ గబ్బు లేపుతున్నాయి. పోలీసులు ఎన్నిసార్లు హెచ్చరించినా తమ తీరును మార్చుకోవట్లేదు పబ్ యాజమానులు. వివిధ రాష్ట్రల నుండి అమ్మాయిలను తీసుకోని వచ్చి వారిచేత అసభ్య కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. అంతేకాకుండా నిబంధనలను ఉల్లంగిస్తూ అర్ధరాత్రుల వరకు మత్తులో మునుగుతున్నారు. తాజాగా బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రోడ్ నెంబర్ 8లో ఉన్న ఆఫ్టర్ నైన్ పబ్?పై వెస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్?తోపాటు బంజారాహిల్స్ పోలీసులు సంయుక్తంగా రైట్స్ నిర్వహించారు. ఈ రైట్స్?లో భాగంగా మొత్తం 100కుపైగా యువతి, యువకులు పట్టుబడ్డారు. పోలీసులు రైట్స్?కి వెళ్లే సమయంలో అశ్లీల నృత్యాలు, డిజె సాంగ్?లతో మత్తులో తూలుతూ ఉన్నారు. అనంతరం వారందరినీ బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్?కు తరలించారు.ఈ రైడ్స్?లో 35 మంది యువతులు, 75 మంది యువకులు ఉన్నారు. యువతులు అంతా హైదరాబాద్, గుల్బర్గా, ఆంధ్రప్రదేశ్?కు చెందిన వారుగా గుర్తించారు. వారిని సైఫాబాద్?లో ఉన్న రెస్క్యూ హోమ్?కి తరలించారు. మిగిలిన యువకులను కౌన్సెలింగ్ చేసి బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ నుండి పంపించారు. గతంలో కూడా ఆఫ్టర్ నైన్ పబ్?పై పలు ఆరోపణలు ఉన్నాయి. పార్కింగ్ విషయంలో అప్పటి బంజారాహిల్స్ సిఐగా ఉన్న నరేందర్ సస్పెండ్?కు గురయ్యారు. అదే పబ్?లో వివిధ రాష్ట్రల నుండి అమ్మాయిలను రప్పిచి అసభ్య కార్యకలాపాలు నిర్వహించారు. ఆ విషయంలో కూడా కేసు నమోదు చేసిన పోలీసులు పేరు మార్చుకొని మళ్ళీ గలీజ్ దందాకి తెర లేపుతున్నారు. ప్రస్తుతం ఈ పబ్?పై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## భౌతిక కాయనికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించిన చిన్నారెడ్డి

**టీ మీడియా, మే 5, వనపర్తి బ్యూరో :**



వనపర్తి పట్టణంలో 7వ వార్డులో కుర్వ పద్మ కుమారుడు మహేష్ మరణించిన వార్త స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న చిన్నారెడ్డి. మృతదేహానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించడం జరిగింది. చిన్నారెడ్డి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారిని ఓదార్చడం జరిగింది. వారి కుటుంబానికి అన్ని విధాలుగా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటాము అని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో కదిరే రాములు, కిరణ్ కుమార్,నందిమల్ల యాదయ్య, బి కృష్ణ, కోట్ల రవి, రోహిత్, రాము తదితరులు పాల్గొన్నారు.

## కండువా వేసి కాంగ్రెస్ లోకి ఆహ్వానించిన ఆదిత్య రెడ్డి

**టీ మీడియా, మే 5, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ఏఐపీసీ స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి చీర్ల గోవర్ధన్ కు కండువా వేసి ఆహ్వానించారు.చీర్ల జనార్ధన్ ఆధ్వర్యంలో 22వ వార్డుకు చెందిన ఎలక్ట్రికల్ యూనియన్ ప్రెసిడెంట్ చిర్ల గోవర్ధన్ కు కండువా వేసి ఆహ్వానించిన ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి . ఈ కార్యక్రమంలో వనపర్తి టౌన్ మాజీ అధ్యక్షులు కిరణ్ కుమార్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు కోట్ల రవి, గోపాల్ పేట మండల ప్రెసిడెంట్ గణేష్ గౌడ్, వనపర్తి సీనియర్ నాయకులు బి కృష్ణ, బాబా, అబ్దుల్లా, జిల్లా కాంగ్రెస్ నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పదిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సన్మానం

- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి

**టీ మీడియా, మే 5, వనపర్తి బ్యూరో :**



పదవ తరగతి ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థి విద్యార్థినికి సన్మానం చేసిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి. ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి .పదవ తరగతి ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన మదర్ స్లాబ్ స్కూల్ లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి వనపర్తి లో తన నివాసంలో పుష్ప గుచ్చం ఇచ్చి శాలువాతో సన్మానం చేయడం జరిగింది. చిన్నారెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని చెప్పడం. జరిగింది ఈ కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు. వనపర్తి టౌన్ మాజీ అధ్యక్షులు కిరణ్ కుమార్, గోపాల్ పేట మండల కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుంద్రాతి గణేష్ గౌడ్ ,చీర్ల జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ జిల్లా చైర్మన్‌గా చెన్నోజు నారాయణ నియామకం

**టీ మీడియా, మే 5, పెద్దపల్లి:**



ఆమెన్ జస్టిస్ ఫర్ సిటిజెన్ హ్యూమన్ రైట్స్ అండ్ వరల్డ్ సోషల్ పీస్ కౌన్సిల్ పెద్దపల్లి జిల్లా బీసీ చైర్మన్ గా చెన్నోజు నారాయణ ని జాతీయ చైర్మెన్ డా" ఉల్లెంగా నాగరాజు అధికారికంగా నియమించారు . ఈ సందర్భంగా డా " ఉల్లెంగా నాగరాజు మాట్లాడుతూ... ఈ మధ్య కాలంలో మానవ హక్కుల ఉల్లంఘనలు అడుగడుగునా జరుగుతున్నాయని ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, వాటి ఉపయోగాలు తెలుసుకోవాలన్నారు. కుల, మత, వర్గ, వర్ణ, రాజకీయ, లింగ వివక్ష లేకుండా భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ప్రకారం అందరూ సమానులే అన్నారు. ఏ అధికారి కానీ, ప్రజా ప్రతినిధులు కానీ ప్రజల హక్కులకు భంగం కలిగించకుండా తమ విధులను సక్రమంగా నిర్వహించాలన్నారు. వ్రాత పూర్వకంగా తమకు ఎవరైనా పిర్యాదులు ఇస్తే వాటిని జాతీయ మానవ హక్కుల కమీషన్, ఢిల్లీలో కేసు ఫైల్ చేయడం జరుగుతుందన్నారు. భాధితులకు త్వరతగతిన న్యాయం జరిగేందుకు మానవ హక్కుల కమీషన్ దోహద పడుతుందని నాగరాజు తెలిపారు. చెన్నోజు నారాయణ మాట్లాడుతూ... తన మీద నమ్మకం ఉంచి ఇంతటి గొప్ప బాధ్యతలు అప్పగించిన జాతీయ ఛైర్మెన్ డా. ఉల్లెంగా నాగరాజు, తెలంగాణ స్టేట్ డైరెక్టర్ ఆకుల స్వామి పెద్దపల్లి జిల్లా చైర్మన్ పుల్లూరి నర్సింగ రావు కి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. భారత రాజ్యాంగానికి, సంస్థ నియమ, నిభంధనలకు కట్టుబటి ప్రజలకు, భాధితులకు అండగా ఉండి, సమ సమాజ స్థాపనకు కృషి చేస్తానని హామీ ఇచ్చి ప్రమాణం చేశారు.పుల్లూరి నర్సింగ్ రావు మాట్లాడుతూ... మానవుల ప్రాథమిక హక్కులకు ఉల్లంఘన జరిగితే చట్టబద్ధమైన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు మనిషికి గుండెకాయ లాంటివన్నారు. బాలల హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.

## రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించిన శాసనసభ్యులు

**టీ మీడియా, మే 5, పెద్దపల్లి:**



జిల్లా సుల్తానాబాద్ మండలం మియాపూర్ గ్రామంలో, ఆదివారం రోజునసంఘటనచోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే ఓ రైతు మొక్కజొన్న చేనులో పనులు ముగించుకొని ట్రాక్టర్ పై చిన్న బొంకూర్ వెతున్న క్రమంలో ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడడంతో ట్రాక్టర్ పైనున్న ఏడుగురు మహిళల్లో ముగ్గురు మహిళలు అక్కడికక్కడే మృత్యువాత పడ్డారు. మరో నలుగురికి తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు.విషయం తెలుసుకున్న పెద్దపల్లి ఎమ్మెల్యే హుటా హుటిగా సుల్తానాబాద్ లోని ప్రభుత్వ ఆసుపత్రి కి చేరుకొని చిన్న బొంకూర్ గ్రామానికి చెందిన బేతి లక్ష్మి, మల్యాల వైష్ణవి, పోచంపల్లి రాజమ్మ మరణించడంతో వారి కుటుంబాలను మరియు క్షతగాత్రులను పరామర్శించి, ప్రభుత్వం తరఫున అన్ని విధాల ఆదుకుంటామని తన ప్రగాఢ సానుభూతి నీ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు, మరియు తదితరులు పాల్గొన్నారు.

## రఘు రామారెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

- నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్
- సిపిఎం నాయకులతో కలిసి విస్తృత ప్రచారం

**టీ మీడియా, మే 5,ఖమ్మం బ్యూరో :**



కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్, కోరారు. ఆదివారం నగరంలో ప్రముఖ వస్త్ర దుకాణం జీవి మాల్లో రఘురామిరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ సిపిఎం నాయకులతో కలిసి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్తోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. గత పదేళ్ళల్లో ఎన్నడూ లేనంతగా నిరుద్యోగం పెరిగిపోయిందని 30 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నా బిజెపి ప్రభుత్వం నియామకాలు చేపట్టలేదని ఆరోపించారు. కాంగ్రెస్ మేనిఫెస్టోతో అన్ని వర్గాల వారికి న్యాయం జరిగిద్దని బిజెపి మ్యానుఫెస్టోతో మాత్రం అంబానీ ఆదానీలా కు మాత్రమే న్యాయం చేస్తారని తెలిపారు. మోడీ పదేళ్ల కాలంలో నిరుద్యోగం పెరిగిందని, 3.8 లక్షల ఎలక్ట్రోరల్ బాండ్ స్కామ్ జరిగిందని తెలిపారు. ఈసారి అధికారంలోకి వస్తే మోడీ దేశాన్ని తాకట్టు పెట్టేలా ఉన్నాడని తెలిపారు. కులతత్వ మతతత్వ పార్టీలకు బుద్ధి చెప్పి ప్రజాస్వామ్య బద్ధంగా పాలించే పార్టీ కాంగ్రెస్ ను ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ 10 ఏళ్లలో ఎన్నో ఇబ్బందులు పడ్డామని నోట్ల రద్దు నుండి నిత్యవసర ధరల పెరుగుదల వరకు జరిగిన మార్పులను గుర్తుంచుకొని మోడీ నయవంచనకు బుద్ధి చెప్పాలని సూచించారు. పదేళ్ల కన్నీళ్లను గుర్తుంచుకొని ప్రజా ద్రోహుల పాలనను అంతమొందించాలని కోరారు. ఈ కార్యక్రమ%శీ%లో ఖమ్మం అసెంబ్లి నియోజక వర్గ సీపీఎం కోఆర్డినేటర్ యెర్ర శ్రీకాంత్, సెక్రటరీ లు విక్రమ్, జబ్బార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలల్లో అన్ని రకాల పరీక్షలు ఉచిత

- పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు దుర్గాభవాని

**టీ మీడియా, మే 5,పినపాక :**



ప్రభుత్వ వైద్య శాలల్లో అన్ని రకాల పరీక్షలు ఉచితంగా అందజేస్తున్నాం అని పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు దుర్గాభవాని తెలియజేశారు. డిఎంహెచ్వో ఆదేశాల మేరకు ఆదివారం పినపాక మండలం భూపాలపట్నం గ్రామపంచాయతీ పరిధిలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు. భూపాలపట్నం గ్రామపంచాయతీలో 166 ఇండ్లు ఉండగా 525 మంది నివసిస్తున్నట్లుగా తెలియజేశారు. ఫీవర్ సర్వే 525 మందికి పూర్తి చేయడం జరిగిందని తెలియజేశారు. 33 మందికి పరీక్షలు నిర్వహించగా మూడు జ్వరం కేసులు, మలేరియా ఒక కేసు నమోదు అయినట్లుగా తెలియజేశారు. ఆర్ బి ఎస్ కే టీం ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నట్టుగా తెలియజేశారు. జ్వరం లక్షణాలు ఉంటే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంప్రదించాలని కోరారు. అన్నిరకాల జ్వరం పరీక్షలకు పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగానే పరీక్షలు నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశాలు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా వి.వి.ఆర్ ఫౌండేషన్

**టీ మీడియా, మే 5,బొల్లారం:**



మున్సిపాలిటీ పరిధిలోని పోచమ్మబస్తిలో నివసించే వృద్ధురాలు లక్ష్మి (85) వయోభారంతో ఆదివారం మృతి చెందింది. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న యువజన కాంగ్రెస్ నాయకుడు వి.ప్రవీణ్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం పేద కుటుంబానికి అండగా నిలుస్తూ వి.వి.ఆర్ ఫౌండేషన్ తరపున అంత్యక్రియల కు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆర్థికంగా అండగా నిలిచిన నాయకుడికి బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో యువజన నాయకులు ఇమ్రాన్ , నవీన్ రెడ్డి , జోగారం , ప్రసాద్ , గాంధీ , శ్రీను , కాలనీవాసులు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లెల చిన్నాన్న ఆధ్వర్యంలో భారీ చేరికలు

- శ్రీరంగాపూర్ మండలం టౌన్ మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిక
- కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి గారు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు ఏఐసిసి కార్యదర్శి డాక్టర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి ఏఐపీసి కోఆర్డినేటర్

**టీ మీడియా, మే5, వనపర్తి బ్యూరో :**



శ్రీ రంగాపురం మండల కేంద్రానికి చెందిన ప్రస్తుత మాజీ సర్పంచ్ వినిలారాణి కురుమయ్య ముఖ్య అనుచరులు తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో 200 మంది చేరారు.
జిల్లెల చిన్నారెడ్డి మాట్లాడుతూ అందరూ సమన్వయంతో కలిసి పని చేస్తూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవి ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రతి ఒక్కరూ కలిసి పని చేస్తూ మన ప్రజా ప్రభుత్వా సంక్షేమ పథకాలు ప్రజలకు చెరవేయాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో శ్రీ రంగపూర్ ప్రస్తుత మాజీ సర్పంచ్ వినీలారాణి ,సింగల్ విండో వైస్ చైర్మన్ వెంకటస్వామి, మాజీ ఉప సర్పంచ్ %డ% టౌన్ బీఆర్ఎస్ అధ్యక్షులు మహేష్ గౌడ్,వార్డ్ మెంబర్లు ఆంజనేయులు, అనిత,అర్జున్, రేణుకమ్మ,విద్య కమిటీ చైర్మన్ బిసన్న,శేఖర్ , ఆంజనేయులు,మూర్తి, పరుషా రాముడు,నగశేశి,శ్రీను,తిరుపతయ్య,సత్యనారాయణ, శ్రీ రాములు, చిన్న బిసాన్న,సూర్య రవి, బుడ్డ ఎల్లయ్య తదితరులు చేరారు.ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ జడ్పిటిసి, డిసిసి అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాములు యాదవ్ , శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు విష్ణు, వర్కింగ్ ప్రెసిడెంట్ రామచందర్, శ్రీరంగాపూర్ టౌన్ అధ్యక్షులు కుమ్మరి గోవిందు, రామచంద్రి, మద్దిలేటి,రామరాజు, శీను, బహుజన రమేష్, గంగన్న, సోప్పరి రమేష్,గంగాధర్, ల్యాబ్ సురేష్, తదితర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఎల్ఓసి అందచేసిన ఆదిత్యరెడ్డి

**టీ మీడియా, మే 5, వనపర్తి బ్యూరో :**



అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఎల్ఓసి అందచేసిన ఆదిత్యరెడ్డి .
కంచిరావుపల్లి లో అనారోగ్యంతో బాధపడుతున్న పెరు నరేష్ కి ఎల్ఓసి అందచేసిన ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి .ఈ కార్యక్రమంలో దివాకర్ యాదవ్, రోహిత్ పాల్గొన్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో 35 మంది మావోయిస్టుల లొంగుబాటు

**టీ మీడియా, మే 5,దంతేవాడ:**



బీజాపూర్, సుక్మాజిల్లా నుంచి ఎస్పీ ఎదుట లొంగిపోయిన మావోయిస్టులు.దంతేవాడ. దక్షిణ బస్తర్‌లోని మూడు జిల్లాల సరిహద్దు ప్రాంతాల్లో పనిచేస్తున్న 35 మంది మావోయిస్టులు కలిసి లొంగిపోగా, వారిలో ముగ్గురు మావోయిస్టులపై ప్రభుత్వం ఒక్కొక్కరికి లక్ష రూపాయల రివార్డు ప్రకటించింది.

## కాలువ పనులు త్వరగా పూర్తి చేయాలి

- యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మున్నూరు జయకర్

**టి మీడియా, మే 5, వనపర్తి బ్యూరో :**



ఆగారం గ్రామ చెరువు కాలువ చెక్ డ్యాం పనులు త్వరగా చేయాలనీ నాయకులు ఎమ్మెల్యే మేఘరెడ్డి దృష్టికి తీసుకెళ్లినా వెంటనే స్పందించి అధికారులకు చెప్పి వెంబడే పనులు ప్రారంభించ చేసిన మేఘ రెడ్డి కి ధన్యవాదములు తెలియచేసి జరుగుతున్న పనులను పరిశీలించిన మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మున్నూరు జయకర్, గ్రామం కాంగ్రెస్ అధ్యక్షులు కృష్ణయ్య సాగర్, బీరయ్య తదితరులు పరిశీలించి పనులలో నాణ్యత పాటించాలని కోరడం జరిగింది.

## విద్యార్థులు పట్టుదల కృషితో అన్ని రంగాల్లో రాణించాలి

- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

**టీ మీడియా, మే 5, వనపర్తి బ్యూరో :**



విద్యార్థులు పట్టుదల, కృషితో చదువుకుంటేనే అన్ని రంగాల్లో రాణించవచ్చుని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. వనపర్తి పట్టణంలోని మదర్స్ ల్యాప్ హైస్కూల్ విద్యార్థులు పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో మంచి మార్కులు సాధించారు. మయూక అనే విద్యార్థిని %ఊూ%10/10, ధనుష్ 9.8, వర్షిణి 9.8, నందిని 9.8, సోహ 9.7, శ్రావణి 9.7 %ఊూ% సాధించారు. ఈ సందర్భంగా ఆదివారం చిన్నారెడ్డి తన నివాస గృహంలో విద్యార్థులను శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ యువ నేత జిల్లెల ఆదిత్య రెడ్డి, మదర్స్ లాప్ హైస్కూల్ ప్రిన్సిపాల్ అబ్దుల్ ముబీన్, ఉపాధ్యాయుడు ఫిర్దోస్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి.కృష్ణ, మైనార్టీ నాయకులు ఎండి. బాబా, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రోహిత్ వేముల కుటుంబానికి న్యాయం చేయాలి

- రోహిత్ వేముల కేసును పునర్విచారణ చేయడాన్ని స్వాగతిస్తున్నాం
- రోహిత్ కులం గురించి కాకుండా బండారు దత్తాత్రేయ, రామచంద్రరావు,
- నాటి వి.సి. అప్పారావు, ఎబివిపి హెరాస్మెంట్ పై విచారణ జరపాలి
- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ




**టీ మీడియా, మే 5, వనపర్తి బ్యూరో :** ,రోహిత్ వేముల కుటుంబానికి న్యాయం చేసి రోహిత్ చట్టాన్ని తీసుకురావాలని ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం ఆది డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి ,నాటి బిజెపి లీడర్లు, వి.సి. హెరాస్మెంట్ వల్లన ఆత్మహత్య చేసుకుని చనిపోయిన విద్యార్థి రోహిత్ వేముల తను కులం గురించి అబద్ధం చెప్పాడని అందుకే భయపడి చనిపోయాడని 60 పేజీలు రిపోర్ట్ కోర్టుకు సమర్పించారు. దానిలో పోలీసులు రోహిత్ ఆత్మహత్య కారణం ఏమిటి? తను ఆత్మహత్య చేసుకున్న సందర్భంలో తను రాసిన లెటర్ లో వివక్ష గురించి మాట్లాడి యూనివర్సిటీ గురించి రాసిన అంశాలపై విచారణ జరపకుండా పోలీసులు రోహిత్ వేముల కులం ఎమిటి? కులం కాదు కాబట్టి భయపడి చనిపోయాడని తెలపడం అత్యంత దుర్మార్గపు చర్య, బిజెపి మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు, బిజెపి మాజీమంత్రి, బండారు దత్తాత్రేయ, వి.సి. పొదిల అప్పారావు, ఎబివిపి లీడర్ల నన్ను మానసికంగా హింసించడం, రస్టికేట్ చేయించడం చేశారని రోహిత్ వేముల చెప్పి వివక్ష వ్యతిరేకంగా, తనను యూనివర్సిటీ నుండి వెలివేయడాని నిరసనగా వెలివాడ ఎర్పాటు చేసుకొని మరి నిరసన చేయలేదా? మరి కులం కాదు కాబట్టి భయపడి ఎలా ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ రిపోర్ట్ అంతా బిజెపి స్క్రిప్ట్ రిపోర్ట్ లాగానే ఉందని రాష్ట్ర కమిటీ విమర్శించింది.తెలంగాణ రాష్ట్ర పోలీసు కేసు రీ-ఓపెన్ చేయడానికి ఆదేశించడం, హైకోర్టులో రిట్ వేయడాని స్వాగతిస్తున్నామని ఇది రాజకీయ అంశంగా కాకుండా రోహిత్ వేములకు న్యాయం చేయడానికి ప్రభుత్వం పూనుకోవాలని కోరారు. రోహిత్ వేముల కుటుంబానికి న్యాయం చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోంది. యూనివర్సిటీలో రోహిత్ లాగా ఆత్మహత్యలు చేసుకోకుండా మళ్ళీ ఇలాంటి ఘటనలు జరగకుండా రోహిత్ చట్టాన్ని తీసుకుని రావాలని డిమాండ్ చేస్తోంది. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు వీరన్న నాయక్,భరత్ ఎస్ఎఫ్ఐ నాయకులు నీలోత్పల్, చంద్రశేఖర్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# డైరీ ఫామ్ దగ్ధం

- రూ.7లక్షల వరకు నష్టం



**టీ మీడియా, మే 5,కష్మర్ పల్లి :** మండలంలోని కోనాపూర్ గ్రామంలో ప్రమాదవశాత్తూ జరిగిన అగ్ని ప్రమాదంలో గ్రామానికి చెందిన మంగి హరీష్ డైరీ ఫామ్ పూర్తిగా దగ్ధం అయ్యింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలు చల్లార్పాడంతో పెను ప్రమాదం తప్పింది. సుమారు రూ.7లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు బాధితుడు మంగి హరీష్ తెలిపారు.ఈ అగ్ని ప్రమాదంలో పశువుల దాణా, దాణాను తయారుచేసే సామగ్రి, 1500 గడ్డి కట్టలు, షెడ్డు మొదలుకొని సుమారు రూ.7లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లినట్లు బాధితుడు వాపోయాడు.డైరీ ఫామ్ సమీపంలో ఉన్న పొలానికి నిప్పు పెట్టడం మూలంగా మంటలు డైరీ ఫామ్ వరకు వ్యాపించి ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు తెలిసింది.అగ్నిమాపక సిబ్బంది సకాలంలో ప్రమాద సంఘటనకు చేరుకొని మంటలను ఆర్పడం మూలంగా షెడ్లలో ఉన్న పశువులకు ఎలాంటి ప్రాణహాని జరగలేదని బాధితుడు తెలిపాడు. పొలాలకు నిప్పు పెట్టే రైతులు కాస్త జాగ్రత్త తీసుకొని ఇతరులకు నష్టం జరక్కుండా చూడాలని పలువురు వ్యాఖ్యానించారు.

# రేవణ్ణ బాధితులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం

- కర్ణాటక ప్రభుత్వం ప్రకటన



**టీ మీడియా, మే 5, బెంగుళూరు :** ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ వందల మంది మహిళలపై అఘాయిత్యానికి పాల్పడ్డారనే ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో వేధింపులకు గురైన బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందిస్తుందని కర్ణాటక ప్రభుత్వం ప్రకటించింది. బెళగావిలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ, ఆ రాష్ట్ర ఇంఛార్జ్ రణ్‌దీప్ సుర్జేవాలా ఈ విషయాన్ని వెల్లడించారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ల సమక్షంలో ఈ ప్రకటన చేశారు. 'బాధితులు వందల సంఖ్యలో ఉన్నారు. వారికి ఆర్థిక సహాయం అందించాలని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య నిర్ణయించారు. ఇది భిన్నమైన కేసు. గడిచిన 75ఏళ్లలో ఇటువంటి ఘటన ఎన్నడూ జరగలేదు' అని సుర్జేవాలా వెల్లడించారు. నిందితులపై సరైన చర్యలు తీసుకోవాలని రాహుల్ గాంధీ కూడా డిమాండ్ చేశారన్నారు. బీజేపీ కూటమిలో జేడీఎస్ ఉన్నందున.. వారిని రక్షించేందుకు ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రజ్వల్ దేశం విడిచి పారిపోకుండా విదేశాంగ శాఖ ఎందుకు అడ్డుకోలేక పోయిందని కాంగ్రెస్ నేతలు నిలదీశారు. ప్రజ్వల్‌కు సంబంధించిన సమాచారం ఉన్నప్పటికీ ఆ పార్టీతో ఎందుకు పొత్తు పెట్టుకున్నారని బీజేపీని ప్రశ్నించారు.

# విద్యార్థినికి సన్మానం



**టీ మీడియా,, మే 5, మధిర :** ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో 470 మార్కులకు గాను 466 మార్కుల తో రాష్ట్రస్థాయిలో మూడవ ర్యాంకు సాధించిన మామిళ్ళపల్లి వర్ష ను ఖమ్మం జిల్లా మధిర కలయిక వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ చేతుల మీదుగా మేమెంటు ప్రశంసా పత్రం అందజేశారు ఈ సందర్భంగా తండ్రి మామిళ్ళపల్లి కృష్ణ ప్రసాద్ ఈనాడు రిపోర్టర్ ను ఘనంగా అభి నందించారు ఈరోజు మధిర మున్సిపాలిటీ పరిధిలో అంబారుపేట పలగాని వెంచర్లో కలియక వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో గోల్డ్ మెడల్ ప్రతిభా పురస్కారం అవార్డులను అందజేశారు. క్లబ్ అధ్యక్షులు ఇరుకుల్ల బాలకోటి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గోల్డ్ మెడల్ ప్రశంసా పత్రం తో పాటు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కలియుక వాకర్స్ క్లబ్ గౌరవ అధ్యక్షులు వేమూరి సునీల్, ల్యాబ్ శ్రీనివాసరావు టీవీ రెడ్డి సిమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జంగా నర్సిహరెడ్డి, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చారుగొండ్ల లక్ష్మీ నరసింహమూర్తి గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు యార్లగడ్డ నరసింహారావు, కాంగ్రెస్ పట్టణ కార్యదర్శి మిర్యాల రమణ గుప్తా, కౌన్సిలర్ కోన ధని కుమార్ టిడిపి పట్టణ కార్యదర్శి చెరుకూరి కృష్ణారావు గడ్డం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ నేతృత్వంలోనే సంక్షేమ పాలన సాధ్యం

- శ్రీదేవి నర్సింగ్ హెూమ్ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ గౌడ్





**టీ మీడియా, మే 5,ఖమ్మం:** ఎలాంటి మత విద్వేషాలు లేకుండా ప్రజలందరికీ సంక్షేమ పాలన అందించడం రాహుల్ గాంధీ తోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి అన్నారు. ఆదివారం నగరంలోని ఎన్ఎస్ టీ రోడ్డు శ్రీదేవి నర్సింగ్ హెూమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి హాజరయ్యారు. ఇక్కడికి విచ్చేసిన స్థానికులు, వివిధ పార్టీల నాయకులు, మేధావులను ఉద్దేశించి రఘురాంరెడ్డి మాట్లాడుతూ.. ప్రజా సేవ కోసమే రాజకీయాల్లోకి వచ్చానని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాల్సిన అవసరం ఉందని తెలిపారు. అందరూ హస్తం గుర్తుపై ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బొల్లికొండ శ్రీదేవి గౌడ్,మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సీనియర్ నాయకురాలు మద్దినేని స్వర్ణ కుమారి, ఐ ఎం ఏ అధ్యక్షులు ప్రముఖ వైద్యులు, వై ప్రసాదరావు,,రెహెనా బేగం,సురేష్ బాబు,జగదీష్ ఎటిక్ మక్కా శేఖర్ గౌడ్ ఎక్స్ కార్పొరేటర్ వడ్డబైన నరసరావుగౌడ్ శంకర్రావు గౌడ్ పోతగాని కృష్ణారావు గౌడ్ బోడపట్ల వెంకన్న గౌడ్ ఉడుగు శ్రీనివాస్ గౌడ్ చీమల సీతారాములు గౌడ్ పాలేరు ఇంచార్జ్ అశోక్ గౌడ్ రామచంద్రరావు గౌడ్ రత్నం గౌడ్, వెంకటాద్రి గౌడ్, మరికంటి వెంకట్ గౌడ్ అడ్వకేట్ వెంకట్ గౌడ్ కొండ వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం ని గెలిపించుకుందాం





**టీ మీడియా, మే5, మహానంది:** ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీని గెలిపించుకుందామని మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని, తెదేపా నాయకురాలు గంగవరపు శశికళ కొండారెడ్డి పేర్కొన్నారు. మహానంది మండలం మజరా గ్రామపంచాయతీ గాజులపల్లి గ్రామ పరిధిలోని బసాపురం గ్రామంలో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టాక, అమలు చేయబోయే మినీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాల గురించి, ప్రజలకు వివరించారు. అలాగే గాజులపల్లి గ్రామంలో తెదేపా నాయకుడు ఉమామహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బుడ్డా రాజశేఖర్ రెడ్డి, నంద్యాల ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరిలను గెలిపించాలని, ఈవీఎం నమూనా పై అవగాహన కల్పించి,సైకిల్ గుర్తుపై ఓటు వేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. అనంతరం ఇంటింటి ప్రచారం తిరిగి, మీనీ మెనీ పోస్టులోని సూపర్ సిక్స్ పరకాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో మహానంది దేవస్థానం మాజీ ధర్మకర్త గంగిశెట్టి మల్లికార్జున రావు, కందుల రాంభూపాల్ రెడ్డి,టిడిపి నాయకులు లక్ష్మీనారాయణ, మధు, ఇర్ఫాన్, భూపని వెంకటేశ్వర్లు, పుల్లయ్య, రామానాయుడు, శ్రీను, టిడిపి కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఇండియా కూటమి(కాంగ్రెస్)కి సిపిఐ (యంయల్) లిబరేషన్ మద్దతు

- రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా



**టీ మీడియా, మే 5,జనగామ :** లోక్ సభ ఎన్నికల్లో ఇండియా కూటమికి మద్దతు ఇస్తున్నట్లు సిపిఐ (యంయల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా తెలిపారు.ఆదివారం రమేష్ రాజా మీడియాతో మాట్లాడుతూ దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీని అమలు చేస్తూ ఫాసిస్టు విధానాలను అమలు చేస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని మూడోసారి అధికారంలోకి రాకుండా నిలువరించేందుకు ఇండియా కూటమి ఏర్పడిందని,దేశవ్యాప్తంగా ఇండియా కూటమి భాగస్వామ్యపక్షాలను గెలిపించాలని,కేంద్రంలో ఇండియా కూటమిని ఏర్పాటు చేయడంలో సిపిఐ (యంయల్) లిబరేషన్ కీలకపాత్ర పోషించిందని,అందులో భాగస్వామ్య పార్టీగా బిజెపిని ఓడించేందుకు కృషి చేస్తుందని,బీహార్, జార?ండ్ రాష్ట్రాలతో పాటు బలమైన కేంద్రాలలో పోటీ చేస్తూ మిగిలిన రాష్ట్రాల్లో ఇండియా కూటమి పార్టీలైనా కాంగ్రెస్, వామపక్షాలు, లౌకికశక్తులకు తమ పార్టీ మద్దతిస్తుందని,తెలంగాణ రాష్ట్రంలోనూ 17 పార్లమెంటు సీట్లతో పాటు కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను బలపరుస్తుందని, మతతత్వ బిజెపి, ఎంఐఎం, అవకాశవాద బిఆర్ఎస్ పార్టీలను ఓడించాలని,లిబరేషన్ పార్టీ తెలంగాణ ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తుందని,బిజెపి గెలిస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తుందని,మనుస్మృతి ఆధారంగా పరిపాలన చేస్తుందని,అందుకే 400 సీట్లు గెలిపించాలని కోరుతుందని,రాజ్యాంగాన్ని రక్షించడం కోసం,ప్రజాస్వామ్యాన్ని గెలిపించడం కోసం, దేశ సమగ్రతను సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడం కోసం ఇండియా కూటమిని గెలిపించాల్సిన అవసరం ఉందని,రాజ్యాంగ వ్యవస్థలను బిజెపి ప్రభుత్వం నాశనం చేసిందని,అవినీతి నిరుద్యోగం, ధరలు పెరిగి పోయాయని,ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలపై దాడులు పెరిగాయని,మహిళలకి రక్షణ లేదని,కార్మిక చట్టాలు రద్దు చేసి లేబర్ కోడ్ లను, వ్యవసాయక నల్ల చట్టాలను తీసుకువచ్చిందని,పౌరసత్వం అమలు పేరుతో ప్రజల్లో మత చీలిక తీసుకువస్తున్నారని,దేశాన్ని తిరోగమనం వైపు తీసుకు వెళుతున్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దెదించాలని రమేష్ రాజా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ముఖ్యమంత్రికీ హామీల పట్ల చిత్తశుద్ధి లేదు

- దేవుళ్ళపై ప్రమాణం
- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**టీ మీడియా, మే 5, వనపర్తి బ్యూరో :** తెలంగాణ రాష్ట్రంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేక ప్రజలను నమ్మించడానికి మరోసారి మోసం చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవుళ్ళపై ప్రమాణాలు చేస్తున్నాడని దేవుళ్ళ ప్రమాణం మానుకొని తన బిడ్డ మీద ప్రమాణం చేయాలని రాష్ట్ర మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు.ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విషయ పరిజ్ఞానం లేని ముఖ్యమంత్రి గుడ్డిగా ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యాడని అయినంత మాత్రాన తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను విమర్శించే స్థాయి రేవంత్ రెడ్డికి లేదని ఆయన అన్నారు.ప్రాణాలను చేతిలో పెట్టుకుని ఈ రాష్ట్రాన్ని సాధించిన సీనియర్ నాయకుడుగా అపూర్వ అనుభవం కలిగిన రాజకీయ కోవిదుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు అంటే ఈ రాష్ట్ర ప్రజలు గుండెల్లో పెట్టుకున్నారని ఆ విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని అన్నారు. తెలంగాణలో పాలమూరు జిల్లాకు చెందిన ముఖ్యమంత్రి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ఎందుకు పూర్తి చేయలేదని ఆయన ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్లో చంద్రబాబు నాయుడు కేంద్రంలో నరేంద్ర మోడీతో ముఖ్యమంత్రి లాలుచి పడుతున్నాడని తెలంగాణ ద్రోహి అయిన రేవంత్ రెడ్డి ఆంధ్ర పాలకులు కు వంతన పడుతున్నాడని నిరంజన్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. ముఖ్యమంత్రి పదవి కోసం 10 పార్టీలు మార్చిన రేవంత్ రెడ్డి నీచ రాజకీయాలకు దిగజారిపోతున్నాడని రాజకీయ అవగాహన లేని ఆయన ముఖ్యమంత్రి పదవి కోసం ఈ రాష్ట్ర ప్రజలకు చేతగాని అమలు గాని హామీలు ఇవ్వడం వల్లనే ముఖ్యమంత్రి అయ్యాడని ఇది ఎంత కాలం పనిచేయదని రాబోయే పార్లమెంట్ ఎన్నికల తర్వాత రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులను బొంద పెట్టక తప్పదని ఆయన హెచ్చరించారు. కెసిఆర్ విమర్శించే స్థాయి హక్కు రేవంత్ రెడ్డికి ఎక్కడ ఉందని ఆయన స్థాయికి తగ్గట్లు మాట్లాడాలని ఆయన సూచించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెప్పక తప్పదని వచ్చే ఎన్నికల తర్వాత ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కనుమరుగై పోతుందని భారత రాష్ట్ర సమితి 15 ఎంపీ స్థానాలను గెలుస్తుందని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి నోటి దూల తగ్గించుకోవాలని ఇష్టమొచ్చినట్లు కెసిఆర్ ను మాట్లాడితే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సీనియర్ నాయకులు బి లక్ష్మయ్య, పి రమేష్ గౌడ్ విజయ్ కుమార్, చంద్రశేఖర్ నాయక్ సోషల్ మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# అనాధ మృతదేహానికి అంత్యక్రియలు

-నిర్వహించిన ఆర్కే ఫౌండేషన్



**టి మీడియా, మే 5,మధిర:** పట్టణంలో నా అనే దిక్కు లేక పక్షవాతంతో బాధపడుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందగా దాతల సహకారంతో ఆర్కే ఫౌండేషన్ రెస్క్యూ టీం నిర్వాహకులు డాక్టర్ దోర్నాల రామకృష్ణ జ్యోతి సుదర్శన్ రత్న భూషిత కుటుంబ సభ్యులు గా అంత్యక్రియలు నిర్వహించారు. కొన్ని రోజుల క్రితం అచేతన స్థితిలో రోడ్డుపై పడి ఉన్న వృద్ధుడిని చేరదీసి వైద్య చికిత్సలు అందించి ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమానికి తరలించగా ఈరోజు అనారోగ్యంతో సదరు వృద్ధుడు మృతి చెందగా ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమం నిర్వాహకులు అంత్యక్రియలు నిర్వహించారు.. మధిర పట్టణంలో మా ఊరి దేవుళ్ళు గా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎంతోమంది అనాథలకు అభాగ్యులకు కన్న తల్లిదండ్రుల వారు చేస్తున్న సేవలను పట్టణానికి చెందిన పలువురు అభినందించారు.

# ప్రచారంలో దూసుకెళ్తున్న బిజెపి

ఎబిజేపి అధ్యక్షులు బచ్చు రాము



**టీ మీడియా, మే 5, వనపర్తి బ్యూరో :** వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షులు బచ్చు రాము అద్వర్యంలో దూసుకు వెళ్తున్న బిజెపి నాగర్ కర్నూల పార్లమెంట్ అభ్యర్థి భరత్ ప్రసాద్ ను గెలిపించాలని ఇంటింటి ప్రచారం నేల తాళాలతో నిర్వహించడం జరిగింది. శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి టెంపుల్ చైర్మన్ రఘునాథం గారి ఆశీస్సులు తీసుకొని ప్రచారం చేయడం జరిగింది వారు ఖచ్చితంగా ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్ గెలవడం ఖాయమని మనస్ఫూర్తిగా తెలియజేసినాడు. వల్లబ్ నగర్, బండార్ నగర్, పీర్లగుట్ట, టీచర్స్ కాలనీ పలు వార్డులలో పెద్ద ఎత్తున ప్రచారం చేయడం జరిగింది. కాంగ్రెస్ టిఆర్ఎస్ చేసిన మోసాలను తెలుపుకుంటూ బిజెపికి ఓటు వేయాలని దేశం బాగుపడాలంటే బిజెపికి ఓటు వేయాలని వనపర్తి పట్టణ అధ్యక్షుడు కోరడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఓబిసి అధికార ప్రతినిధి శ్రీశైలం, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెంకటరెడ్డి, సీతారాములు, ప్రభాకర్, సూరి, కుమారస్వామి, సుమిత్రమ్మ, పద్మ, జ్ఞానేశ్వర్, సూపర్ రాము, రాయన్న సాగర్, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# మెరిట్ విద్యార్థులను విద్యార్థులను సన్మానించి న వాకర్స్ క్లబ్



**టీ మీడియా, మే 5,మధిర:** కలయిక వాకర్స్ క్లబ్ అధ్యక్షులు ఇరుకుల బాల కోటేశ్వరరావు, క్లబ్ గౌరవ అధ్యక్షులు వేమూరి సునీల్ కుమార్, క్లబ్ కోశాధికారి, పరాంకుశం శ్రీనివాసరావు, క్లబ్ ట్రెజరర్ కాజా శ్రీనివాసరావు మరియు క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రశంస బహుకరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ వై ప్రభాకర్ రావు గారి సమక్షంలో పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం, ద్వితీయ సంవత్సర మెరిట్ విద్యార్థిని విద్యార్థులకు ప్రశంసా పత్రాలను, మెడల్స్ అందజేసి, ఘనంగా సన్మానం చేసారు.పదవ తరగతి ఫలితాలలో మెరిట్ సాధించిన విద్యార్థులులి వడ్డేరపు జయశ్రీ 10 / 10, తమ్మారపు రశ్మిత 9.8/10, వంకాయలపాటి సాయి లహరి 9.8/10, పాగి అనూష 9.7/10ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం మెరిట్ సాధించిన విద్యార్థులు పాగి శశాంక్ 466/470, మామిళ్ళపల్లి వర్ష 466/470, తల్లపురెడ్డి పూజితా రెడ్డి 444/470, చిట్యాల లక్ష్మి శ్రావ్య 422/470,ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ లో మెరిట్ సాధించిన విద్యార్థులుబోనాల గీతిక కావ్య 948/1000 నేరెళ్ల భరత్ సాయి 936/1000, వంగాల యశ్వంత్ 856/1000 సాధించారు

ఈ కార్యక్రమానికి అతిధులుగా విచ్చేసిన ఆంధ్రప్రభ సీనియర్ రిపోర్టర్ పాగి బాలస్వామి, ఈనాడు రిపోర్టర్ మామిళ్ళపల్లి కృష్ణ ప్రసాద్, బూస కోటేశ్వరరావు, సిమ్మర్స్ అధ్యక్షులు జంగా నర్సిరెడ్డి, తదితరులు కలయిక వాకర్స్ క్లబ్ అధ్యక్షులు ఇరుకుల బాల కోటేశ్వరరావును మరియు క్లబ్ సభ్యులను అభినందించారు. ఇలాంటి మరెన్నో మంచి కార్యక్రమాలు నిర్వహించాలని వారు కోరారు....

క్లబ్ లో నూతనంగా జాయిన్ అయినా చెరుకూరి కృష్ణారావు క్లబ్ కి 18,000 రూపాయల విలువగల స్పీకర్ బాక్స్ డొనేట్ చేశారు. అలానే మరొక నూతన క్లబ్ మెంబర్ రంగ శ్రీనివాసరావు మెరిట్ సాధించిన విద్యార్థులందరికీ వాటర్ బాటిల్స్ అందజేశారు. అలాగే మరొక్క క్లబ్ మెంబర్ కేతేపల్లి శ్రీనివాసరావు ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిధులకు మరియు సభ్యులందరికీ బాదంపాలు అందజేశారు, మరొక్క నూతన క్లబ్ మెంబర్ ఇర్రి వీరయ్య విద్య యొక్క విశిష్టత గురించి పాట రూపంలో చక్కగా వినిపించారు అనంతరం అందరికీ అల్పాహారం ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు తల్లపు రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, అప్పన లక్ష్మీనారాయణ, చంద్రకోటయ్య, నాగు బండి వంశీ, చావలి రామరాజు, కటికల సీతారామరెడ్డి, యార్లగడ్డ నరసింహారావు, కొప్పవరపు బాల కోటేశ్వరరావు, కోనాదని కుమార్, వాసంశెట్టి కోటేశ్వరరావు, దిరిశాల జగన్మోహన్రావు,నంబూరి శ్రీహరిరావు, చిట్యాల శేషు, దోకుపర్తి సత్యంబాబు, ఇరుకుల్ల నాగేశ్వరరావు, ఇరుకుల్ల సురేష్, కలవారి బ్రహ్మం, కన్యధార చంద్రశేఖర్, కర్లపూడి వాసు, కోన జగదీష్, మైలవరపు వీరభద్రరావు, నాళ్ల నారాయణ, నాళ్ల శ్రీనివాసరావు, నేరెళ్ల శ్రీనివాసరావు, వంగూరి గోపి, తమ్మారపు శ్రీనివాసరావు, మహంకాళి వెంకట శ్రీనివాసరావు, కటికల వెంకట కృష్ణా రెడ్డి, లక్కి రెడ్డి సుధాకర్ రెడ్డి, మహంకాళి శ్రీనివాసరావు,మిరియాల వెంకట రమణ గుప్తా, సిద్ధంశెట్టి సందీప్, చెండ్యాల కోటేశ్వరరావు, గద్దంమణుగు భద్రం, అబ్బురి రాజు, గుర్రాల రంగారెడ్డి, కేతేపల్లి శ్రీనివాసరావు, రాయపూడి నాగభూషణం,బండి వెంకటేశ్వర్లు, బోనాల నాగేశ్వరరావు, చెడె కృష్ణ, చిన్నం శ్రీనివాసరావు, కాజా రమణ, మేడిశెట్టి కేశవరావు, అమరా నాగేశ్వరరావు, కుడుదుల వెంకన్న, శీలం చెన్నారెడ్డి, తల్లపురెడ్డి రామిరెడ్డి, వందనపు శ్రీనివాసరావు, చిత్రపు రమణ, దోకుపర్తి మురళి, గుండెల మురళి, మేడిశెట్టి రమేష్,మడిపల్లి రంగా, పసుమర్తి రఘురాం, పసుమర్తి శ్రీనివాసరావు, షేక్ నాగుల్ మేరా ఆర్టీసీ, ఉప్పునూతల నరసింహారాజు, చేడే అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయురాలికి ఘన నివాళి

- ఆమె మృతి తీరని లోటు
- తెదేపా ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి



**టీ మీడియా, మే06, మహానంది:** మహానంది మండలం తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సీనియర్ తెలుగు పండితురాలు, ప్రసిద్ధ రచయిత్రి, సాహిత్య ఉపన్యాసకురాలు భవాని లీలావతమ్మ హైదరాబాదు దారిలోని జడ్చర్ల వద్ద లారీ(58) ప్రమాదంలో మృతి చెందారు. ఆదివారం నంద్యాల టీడీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్. బైరెడ్డి శబరి భవాని లీలావతమ్మ ఇంటికి వెళ్లి, ఆమె భౌతికకాయానికి పూలమాల వేసి ఘన నివాళ్లు అర్పించారు. అనంతరం బైరెడ్డి శబరి మాట్లాడుతూ తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2017 నుంచి ఇక్కడ పనిచేస్తున్నారని , ఉభయ తెలుగు రాష్ట్రాల్లో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభల్లోనూ పాల్గొని కవిత రచనల ప్రతులను ఆవిష్కరింపజేశారని, తిమ్మాపురం పాఠశాలలో విద్యార్థులతో కవితలు రాయించి" విద్యార్థి కళకవనం " అనే పుస్తకాన్ని ప్రచురింపజేశారని, పలుచోట్ల జరిగిన అష్టావధాన%శీ%, సహస్రావధానం వంటి కార్యక్రమాల్లో పాల్గొని దత్త పది, సమస్యా పూరణంలో పృశ్చకురాలిగా చేసేవారని కొనియాడారు. ప్రముఖ అధ్యాత్మిక ప్రసంగీకులు వద్దిపర్తి పద్మాకర్ రావు, రత్నాకర రావులతో ఘన సత్కారాలు అందుకున్నారని,, జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా మూడు పర్యాయాలు జిల్లా కలెక్టర్ల ద్వారా అవార్డులను అందుకున్నారని, భవాని లీలావతమ్మ మరణం సాహితీ, రచన లోకానికి తీరని లోటని, మనకి ఎన్ని కష్టాలు ఉన్న ఆమెతో పంచుకుంటే చిరునవ్వుల పలకరింపుతో అవి క్షణాల్లో మాయమయ్యేవి. ఆమె మనసు మమతానురాగాలకు తోటలాంటిదని కొనియాడారు. భవాని లీలావతమ్మ తెలుగు భాష ఉన్నతికిఎంతో కృషి చేసేవారని, ఆమె మరణంఉపాధ్యాయలోకానికి, తీరని లోటని, ఆమె పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని దైవాన్ని ప్రార్థిస్తున్నానని బైరెడ్డి శబరి అన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం.. ముగ్గురు మృతి



**టీ మీడియా, మే 5,పెద్దపల్లి:** ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. కూలీలను తీసుకెళ్తున్న ట్రాక్టర్ ప్రమాదవశాత్తు బోల్తాపడటంతో ముగ్గురు మహిళా కూలీలు మృతి చెందారు. మరో ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ విషాదకర సంఘటన సుల్తానాబాద్ రూరల్ మండలం మియాపూర్‌లో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం%ొ% సుల్తానాబాద్ మండలం చిన్న బొంకూర్ గ్రామానికి చెందిన 9 మంది కూలీలు ఈరోజు ఉదయం రేగడి మద్దికుంట గ్రామ శివారులో మొక్కజొన్న చేనులో పనికి వెళ్లి, తిరిగి వస్తుండగా ప్రమాదవశాత్తు ఎస్సారెస్పీ ఉప కాలువలో ట్రాక్టర్ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో చిన్న బొంకూర్ గ్రామానికి చెందిన లక్ష్మి(45), రాజమ్మ(50), వైష్ణవి(30) అనే ముగ్గురు మహిళా కూలీలు అక్కడికక్కడే మృతి చెందారు. అందులో ప్రయాణిస్తున్న మరో ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రులను హాస్పిటల్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఘనంగా నందీశ్వరుడికి ప్రదోషకాల అభిషేకం



**టీ మీడియా, మే05, మహానంది:** మహానంది పుణ్యక్షేత్రంలో బహుళ త్రయోదశి ప్రదోషం సందర్భంగా ఆదివారం సాయంత్రం గర్భాలయం ఎదురుగా ఉన్నటువంటి నందీశ్వరుడికి వైభవంగా ప్రదోష కాల అభిషేకం నిర్వహించడమైనది. ముందుగా గణపతి పూజ, కలశ పూజ, నందీశ్వర ఆహ్వానము, పీఠార్చన చేసిన అనంతరం నందీశ్వరుడికి పంచామృతములు వివిధ ద్రవ్యాలతో ఫలములతో అభిషేకం వైభవంగా నిర్వహించారు. అర్చకులు. అనంతరం బిల్వము, పుష్పములతో అర్చనాధికాలు చేసి అలంకరించి, అలంకార హారతులు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో భక్తులు విశేషంగా పాల్గొన్నారు.

### అవినీతి, అక్రమార్కులపై పోరాడేందుకు...

# ఏకమైన బీజేపీ, టీడీపీ, జనసేన

## కేంద్ర హెూం మంత్రి అమిత్ షా

**టీ మీడియా, మే 5, ధర్మవరం :** త్వరలోనే అవినీతి, అరాచక ప్రభుత్వం అంతమై ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే ప్రభుత్వం కొలువు తీరుతుందని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా జోస్యం చెప్పారు. టీడీపీ, జనసేనతో బీజేపీ ఎందుకు పొత్తు పెట్టుకుందో ఈ సందర్భంగా క్లారిటీ ఇచ్చారు షా. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ధర్మవరంలో నిర్వహించిన ప్రజాగళం సభలో కేంద్ర హెూం మంత్రి అమిత్ పాల్గొన్నారు. ఆ క్రమంలో జగన్ సర్కార్‌పై అమిత్ షా ఘాటుగా విమర్శలు గుప్పించారు.ఏపీలో రాజ్యమేలుతున్న అవినీతి, అరాచక పాలనకు ముగింపు పలకడానికే బీజేపీ, టీడీపీ, జనసేన కూటమిగా ఏర్పడ్డాయని అమిత్ షా స్పష్టం చేశారు. అవినీతిపై జరుగుతున్న పోరాటానికి మద్దతు తెలిపేందుకే తాను రాష్ట్రానికి వచ్చానన్నారు. ఈ పోరాటానికి బలం చేకూర్చడానికే తాను ధర్మవరం వచ్చానని అమిత్ షా తెలిపారు. ఏడు దశలలో



జరుగుతున్న లోక్ సభ ఎన్నికలలో రెండు దశలు ఇప్పటికే పూర్తయ్యాయని గుర్తుచేశారు. ఈ రెండు దశలలో మోదీ సెంచరీ పూర్తి చేశారని చెప్పారు. మూడో దశ పోలింగ్ లో 400 సీట్లు సాధించే దిశగా దూసుకెళుతున్నారని అమిత్ షా వెల్లడించారు.రాష్ట్రంలో గూండాగిరిని, నేరస్థుల ఆటకట్టించేందుకే పొత్తు పెట్టుకున్నామన్నారు. పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టలను పూర్తి చేయడంతోపాటు అమరావతిని మళ్లీ ఆంధ్రప్రదేశ్ రాజధానిగా చేయడానికి పొత్తుపెట్టుకున్నామని అమిత్ షా తెలిపారు. తిరుమల వెంకటేశ్వర స్వామి పవిత్రతను పునస్థాపితమన్న అమిత్ షా, తెలుగు భాషను పరిరక్షించేందుకు పొత్తుపెట్టుకున్నామన్నారు. ఇక రాబోయే రెండు సంవత్సరాల్లోనే పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని అమిత్ షా హామీ ఇచ్చారు. రాష్ట్రంలో తెలుగు భాషను నిర్వీర్యం చేయాలని చూస్తే సహించబోమన్న అమిత్ షా.. బీజేపీ ఉన్నంత వరకూ తెలుగు భాషను కాపాడుకుంటామని స్పష్టం చేశారు.ఇక అదే రేంజ్‌లో కాంగ్రెస్ ఇండియా కూటమిపై ఘాటు వ్యాఖ్యలు చేశారు అమిత్ షా. ప్రతిపక్ష కూటమిలో ప్రధాని అభ్యర్థి ఎవరో తెలియదన్నారు. ఇప్పటికే అనేక పార్టీలు ఇండియా కూటమి నుంచి బయటకు వచ్చాయన్న అమిత్ షా, మోదీ నేతృత్వంలో మూడోసారి ఎన్డీయే సర్కార్ కేంద్ర కొలువు దీరబోతున్నట్లు స్పష్టం చేశారు.




### ఆగస్టు 15లోపు

# రుణమాఫీ చేసి తీరుతాం

### -సీఎం రేవంత్‌రెడ్డి



టీ మీడియా, మే 5,జోగులాంబ గద్వాల:జిల్లాఅమ్మవారి సాక్షిగా రూ.2 లక్షల రుణమాఫీ చేసి రైతుల రుణాన్ని కాంగ్రెస్ పార్టీ తీర్చుకుంటుందని సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు.ఇవాళ అలంపూర్‌లో నిర్వహించిన కాంగ్రెస్ జన జాతర సభలో ఆయన మాట్లాడతూ.. నల్లమల్ల అడవుల్లో పుట్టిన తాను రాష్ట్రానికి ముఖ్యమంత్రిని అయ్యానని ఎమోషనల్ అయ్యారు. తమ ప్రభుత్వాన్ని ఎలాగైనా గద్దె దించాలని, రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో తమను దెబ్బ కొట్టేందుకు ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. అందుకే పాలమూరులో వంశీచంద్ రెడ్డి, నాగర్ కర్నూల్‌లో మల్లు రవిని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అలా అయితేనే పాలమూరు పౌరుషం ఏంటో ప్రత్యర్థులకు తెలుస్తోందని, ఉమ్మడి జిల్లా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. పోయిన డిసెంబర్‌లో కేసీఆర్‌ను ఓడించి కాంగ్రెస్ సెమీ ఫైనల్‌లో విజయం సాధించిందని, రాబోయే మే 13న తెలంగాణ తరపున రాహుల్ గాంధీ, గుజరాత్ తరపున నరేంద్ర మోడీ మధ్య ఫైనల్ మ్యాచ్ జరగబోతోందని తెలిపారు. అందులో గుజరాత్‌ను చిత్తుగా ఓడించి తెలంగాణ గెలిపిద్దామని పిలుపునిచ్చారు.

## ఏపీ డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి బదిలీ.



**టి మీడియా, మే 5, అమరావతి ::** ఏపీలో ఎన్నికలు మరో 8 రోజుల్లో జరగనున్న నేపథ్యంలో, నేడు అత్యంత కీలక పరిణామం చోటుచేసుకుంది. ఏపీ డీజీపీ కె.రాజేంద్రనాథ్ రెడ్డిని ఎన్నికల సంఘం బదిలీ చేసింది. విపక్షాల ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకున్న ఈసీ%8%ా% ఈ మేరకు చర్యలు తీసుకుంది. విధుల నుంచి తక్షణమే రిలీవ్ కావాలని డీజీపీని ఆదేశించింది. రాజేంద్రనాథ్ రెడ్డికి ఎన్నికల విధులు కేటాయించకూడదని ప్రభుత్వానికి ఈసీ స్పష్టం చేసింది. కింది ర్యాంకు అధికారికి బాధ్యతలు అప్పగించాలని తన ఆదేశాల్లో పేర్కొంది. తదుపరి డీజీపీ నియామకం కోసం ముగ్గురు డీజీ ర్యాంకు అధికారుల జాబితాను రేపు ఉదయం 11 గంటల లోపు పంపాలని ప్రభుత్వాన్ని కోరింది.

## బి ఆర్ ఎస్ కి బిగ్ షాక్

### -కాంగ్రెస్ లో చేరిన ఏ ఎం సి మాజీ చైర్మన్





**టీ మీడియా, మే 5, పెద్దపల్లి:** పట్టణంలోని ఆర్.కె గార్డెన్స్ లో ఆదివారం రోజున బి.ఆర్.ఎస్ పార్టీని వీడి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జడల సురేందర్ , బి.ఆర్.ఎస్ నాయకులు అమలపురపు ఆనంద్, సుధాకర్ జయ ప్రకాష్, సుధాకర్ శ్రీకాంత్, దేవనంది సంతోష్, కొట్టే రవి, అడప సంతోష్, అన్వర్, రాజు, దత్తు, సంతోష్, చెలుకల సదయ్య, ఎస్.కే ఆరిఫ్, చారీ, జావేద్, సోమ శ్రీకాంత్, మాడిషెట్టి తిరుపతి, తాళ్ళ కళ్యాణ్, దేవనంది నవీన్, దేవనంది దేవరాజు, వరాల శ్రవణ్, భుత్కూరి రాజువారందరికీ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి, విజయాలకు కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్స్, జెడ్పీటీసి లు, కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.





## మార్కెటింగ్‌లో పార్ట్ టైమ్/ఫుల్ టైమ్ పని చేయుటకు కావలెను

టీ మీడియా లోని ప్రింట్ /ఈ పేపర్ /పెళ్లి పందిరి /ఆన్లైన్ విభాగం /ఎలక్ట్రానిక్ విభాగం ల లో (టోటల్ తెలుగు మీడియా) మార్కెటింగ్ లో పార్ట్ టైమ్/ఫుల్ టైమ్.. (30నుండి 40శాతం )కమిషన్ బేసిక్ పై పని చేయూటకు ఆసక్తి ఉన్నవారు 8500515365 కి పంపగలరు. అవసరం అయిన శిక్షణ ఇస్తాము. నెలకు కనీసం గా రు 20వేలు ఆదాయం పొందే అవకాశం ఉంటుంది.

తమ వివరాలు :

పేరు :........................................................................................

ప్రస్తుత నివాసం :..............................చదువు :................................

సెల్ నెంబర్ :..............................................................................